# 2

# ఎదుర్కొనవలసిన ప్రశ్న, తప్పించుకొను ప్రశ్న కాదు

యూదా మతం స్థాపించిన కొన్ని వందల సంవత్సరాల తర్వాత యేసు కాలంలో యూదా మతం ఎలా ఉన్నదో నేడు క్రైస్తవ్యము అలానే ఉంది. అంటే క్రైస్తవులు అనేక సంవత్సరాలక్రితం గల విశ్వాస మార్గంలోనే యిప్పుడు కూడా సంప్రదాయబద్ధమైన గ్రహింపుతో వ్యవహరిస్తున్నారు అని దీని అర్థం. వివిధములైన సంప్రదాయాలను అర్థం చేసుకోవాలని, మరియు వాటిని పాటించాలని జిజ్ఞాస నిజమైన కొత్త నిబంధన సంఘముగా ఉండాలన్న కోర్కెకు అన్ని విధాలా – మత శాఖలుకానిది – ఆవశ్యకమైనది, సవాలుతో కూడినది.

ఏమైతే అనుగ్రహించబడినదో అది దేవుని దగ్గరనుండి వచ్చెను. అందుచేత దానిని మార్చకూడదు (2 థెస్సలొనీకయులకు 3:6 చూడు). అదే విధముగా మరోవైపు, యేసు దినములయందు యూదుల విషయంలో వాస్తవమైయున్నట్టుగా, కొన్ని పారంపర్యములు కేవలము మానవ సంబంధమైనవి మరియు, వాటిని జాగ్రత్తగా మరియు ఉద్దేశపూర్వకముగా ఆచరించక పోయినట్లయితే, దేవుని ప్రజలకు అవి భారముగా ఉంటాయి (చూడు మత్తయి 15:1–9; 23:23–28).

## అధికారమును గూర్చిన ప్రశ్నను యేసు ఎదుర్కొనెను

దైవాజ్ఞల స్థాయికి హెచ్చించబడిన యూదా మానవ సాంప్రదాయములను యేసు గౌరవించకపోవుటను బట్టి, ఆయన బోధలు మరియు క్రియలు అనేక మారులు ప్రశ్నించబడెను. ఈ ప్రశ్నలన్నియు మత్తయి 21:23 నందు నమోదు చేయబడిన దాని యొక్క వివిధ రూపములైయున్నవి:

> ఆయన దేవాలయములోనికి వచ్చి బోధించుచుండగా ప్రధాన యాజకులును ప్రజల పెద్దలును ఆయన యొద్దకు వచ్చి ఏ అధికారమువలన నీవు ఈ కార్యములు చేయుచున్నావు? ఈ అధికారమెవడు నీకిచ్చెననెను?

ఈ ప్రశ్న భూమిపై యేసు పరిచర్య యొక్క చివరి అంకమందు వచ్చెను. కొంతకాలము, యేసు ఇశ్రాయేలు దేశమంతయు వెళ్ళి దేవుని రాజ్యమును ఉనికిలోనికి తీసుకొని వత్తునని ప్రకటించెను. యేసు బోధలు ఆయన దినములలోని ప్రజలు ఎదురుచూచినట్టుగా లేవు. వారి దృష్టిలో, ఆయన బోధ ప్రమాదకరమైనది; అదేవిధముగా వినూతనముగా ఉన్నవి. అటువంటి ప్రతిపాదనలు చేయుటకు ఆయనకు అధికారమును యిచ్చినది ఎవరో తెలిసికొనవలెనని వారు ఆశించిరి.

ఇటువంటి సమాంతరమైన ప్రశ్నలకు యేసు అనుచరులలోని కొందరు స్పందించిన దాని వెలుగులో ఆయన ప్రత్యుత్తరమును మనము పఠించునప్పుడు ఆయన చెప్పిని దానిని బట్టి మనము నిర్ఘాంత పోదుము. యితర సందర్భములలో చేసినట్లుగా (యోహాను 13:13) ఆయన

తన బోధలకు అధికారమును యిచ్చుటను బట్టి, లేదా ప్రభువుగా ఆయన అధికారమును ఋజువు చేసుకొనుటను బట్టి యేసు విభేదించలేదు. బదులుగా, వారు తమ ప్రశ్నను అడుగు అధికారము వారికి కలదని ఆయన నొక్కి చెప్పెను: "యేసు – నేనును మిమ్మునొక మాట అడుగుదును, అది మీరు నాతో చెప్పిన యెడల నేనును ఏ అధికారమువలన ఈ కార్యములు చేయుచున్నానో అది మీతో చెప్పుదును. యోహాను యిచ్చిన బాప్తిస్మము ఎక్కడనుండి కలిగినది, పరలోకమునుండి కలిగినదా? మనుష్యులనుండి కలిగినదా?" (మత్తయి 21:24, 25ఎ). ప్రజలయెదుట యేసును అపకీర్తి పాలుచేయుటకు చేసిన వారి ప్రయత్నములను గూర్చిన యేసునకుగల అంతర దృష్టిని అయన ప్రశ్న చూపుచున్నది. మత్తయి యొక్క వివరణ ఈలాగు కొనసాగెను:

> వారు – మనము పరలోకమునుండి అని చెప్పితిమా, ఆయన – ఆలాగైతే మీరెందుకు అతని నమ్మలేదని మనలనడుగును; మనుష్యులవలనని చెప్పితిమా, జనులకు భయపడుచున్నాము; అందరు యోహానును ప్రవక్త అని యెంచుచున్నారని తమలో తాము ఆలోచించుకొని – మాకు తెలియదని యేసునకు ఉత్తరమిచ్చిరి (మత్తయి 21:25బి–27ఎ).

ఆయన వారి ఉద్దేశమును బహిర్గతము చేసెను. యేసు వారి ప్రశ్నకు సమాధానము చెప్ప తిరస్కరించెను: "అందుకాయన – ఏ అధికారమువలన ఈ కార్యములు నేను చేయుచున్నానో అదియు మీతో చెప్పను" (మత్తయి 21:27బి).

ఆయన ప్రశ్నకు వారు జవాబు చెప్ప తిరస్కరించిరి గనుక యేసు వారి ప్రశ్నకు జవాబు చెప్ప తిరస్కరించెను. యింకను, ఆయనను ప్రశ్ననడిగినవారి హక్కును తప్పుపట్ట లేదు. మార్పుకొరకైన యేసు పిలుపు అనగా ఆ నిర్ణయమును తీసుకొను ఆయన హక్కును సమర్థించుకొనుటకు ఆయన యిష్టపడియున్నాడను చర్చకు ఆధారమును యేసు అంగీకరించారు. ఆయన బోధలు మరియు పరిచర్యలోని కార్యములు ఆయన అధికారమునకు ఋజువును చూపించుటకు రూపొందించబడినవి (చూడు యోహాను 20:30, 31).

"వీటిని మీరు ఏ అధికారములచే చేయుచున్నారు, మరియు ఈ అధికారమును మీకు ఎవరు యిచ్చిరి?" అనే ప్రశ్నలను నేటి క్రైస్తవులు వినుచుండవచ్చు. మనము సరియైన రీతిగా ప్రత్యుత్తరమిచ్చుటకు సిద్ధముగా ఉండవలెను.

యేసును వెంబడించు విశ్వాసపు ప్రక్రియలో మనము బోధించుట మరియు ఆచరించుటలోను కొన్ని ధైర్యవంతమైన మరియు సవాలుతోకూడిన వాదనలను చేయుదుము. దేవుని దగ్గరకు ఏకైక మార్గము యేసేనని, ఆయనయందు విశ్వాసమును ఉంచు మరియు ఆయన మార్గములో నడచుటకు లోబడిన ప్రజలు మాత్రమే సంపూర్ణమైన జీవమును మరియు రక్షణను కనుగొందురని మనము ప్రకటింతుము. సంఘము ఏమైతే బోధించుచున్నదో మరియు చేయుచున్నదో అది ఖచ్చితముగా ఆయన చెప్పిన దానితో పూర్తి సమన్వయము కలిగియుండవలెనని మనము ధృవీకరింతుము. ఈ ప్రశ్న నేడు వివిధ రూపములను దాల్చ వచ్చును. అయితే, మనము ఏమైతే బోధించుచున్నామో మరియు పాటించుచున్నామో దానికి అధికారమును చూపమని మనలను ఈ లోకము యింకను అడుగుచున్నది.

## అధికారమును గూర్చిన ప్రశ్నను నేడు ఎదుర్కొనవలెను

నేడు మనము ఎదుర్కొను అధికారమును గూర్చిన ప్రశ్న యేసు ఎదుర్కొన్న ప్రశ్న యొక్క స్థాయి కంటె నేడు మరింత ప్రాథమిక స్థాయినొద్ద ప్రారంభమగును. యేసు మరియు ఆయనను ప్రశ్నించువారు దేవుడున్నాడను దానిపై, ప్రజలు అనుసరించవలసిన సంకల్పమును దేవుడు కలిగియుండెనని, మరియు ఆ సంకల్పమును గూర్చిన సత్యమును కనుగొనగలరని మరియు ఎరుగుదురని అంగీకరించిరి. ఈ ఆలోచనలు, ముఖ్యముగా మూడవ ఆలోచన, మన ప్రపంచమునందున్న అనేకులు అంగీకరించని సత్యములైయున్నవి. "(క్రైస్తవ) వేదాంతమును జయించుటయే" ఆధునిక పాశ్చాత్య దేశములయందు సాతాను చేయు ప్రణాళికతో కూడిన దాడియైయుందని తత్వవేతయైన పీటర్ కిఫ్ట్ గమనించాడు. దురదృష్టవశాత్తు, ఈ "ఎత్తుగడ ప్రత్యేకించి అమెరికన్ సమాజములో పనిచేసెను. ఎందుచేతననగా (అమెరికాలోని ప్రజలు) తత్త్వ బోధ పై అంత శ్రద్ధను కనుపరచరు, అందుచేత వారు తమ రక్షణ ఆయుధమును దించివేసిరి."[1] నేటి కాలమునందలి ప్రజలు పూర్వీకులు ఏమైతే ఎరిగి యుండిరో వాటిని తాము మరచి పోయినట్లుగా ప్రవర్తింతురు: ఆ క్రియలు ఆలోచనల శూన్యములో సంభవించలేదు. అయితే దానికి బదులుగా, ప్రజలు తాము చేయగలుగు క్రియలను చేయుదురు ఎందు చేతననగా తాము చేయగలుగు మార్గమును వారు ఆలోచింతురు.[2] ఆలోచన సరియైనదైతే, క్రియలు సరియైనవిగా ఉండును. చెడ్డ ఆలోచన చెడ్డ ఫలితములను యిచ్చును.

సత్యము సంపూర్ణమైనది అను ఆలోచన యొక్క విస్తృతమైన తిరస్కారమును ఆలోచించుము. ఒక రచయిత "సత్యము అన్ని కాలములలోను మరియు ఎల్ల జనుల సంస్కృతిలోను – సత్యము సంపూర్ణమైనదిగా ఉండుననుదానిపై – ఒక పెద్ద విశ్వవిద్యాలయమునందు ఒకరి తరువాత మరొకరిని ప్రశ్నలడుగు ఇరువది ఇంటర్వ్యూలకంటె ఎక్కువైన వాటిపైనగల వరుస ఇంటర్వ్యూలను నిర్వహించిన దానిపై" ఒక రచయిత తన నివేదికను యిచ్చాడు. అయితే, వారిలో ఒకడు వీటికి సమానమైన పదములతో స్పందించెను: "ఏదైతే నీవు నమ్ముతున్నావో అదే సత్యము"; "సంపూర్ణమైన సత్యమంటు ఏది లేదు"; "ఏదైనను సంపూర్ణమైన సత్యము ఉన్నట్లయితే, అది ఏమిటో ఎట్లు మనము ఎరుగుదుము"; "సంపూర్ణమైన సత్యమునందు విశ్వాసమునుంచు ప్రజలు ప్రమాదకారులైయున్నారు." సత్యమును గూర్చిన ఈ ఆలోచనను గ్రంథకర్త సరిగా గుర్తించి, దానిని "సాపేక్ష సిద్ధాంతము" అని పిలిచెను. అది మన సంస్కృతిలో "సామూహిక స్మృతిని వృద్ధి చెందుటను" ప్రతిబింబిచుచున్నది. ఒక ప్రసిద్ధమైన నమ్మకమేమైయున్నదనగా, "సత్యము ఎల్లప్పుడు మార్పుచెందుచుండును. అంత ముఖ్యము కాని అంశములైన అభిరుచి, ప్రదర్శనములలోనే కాదుగాని అత్యంత ముఖ్యమైన అంశములైన ఆత్మ సంబంధమైన, నైతికమైన మరియు వాస్తవమైన వాటిలో సహా మార్పులుండును."[3]

పాల్స్టర్ జార్జి బర్నా పశ్చిమదేశాల సంస్కృతిలో సాపేక్ష తత్త్వము యొక్క ప్రాచుర్యము పెరుగుటను చిత్రీకరించెను. "1991 సంవత్సరములో 67 శాతము అమెరికా జనాబా సంపూర్ణ సత్యమందు నమ్మకమును ఉంచలేదని ఆయన తెలియజేసెను. 1994 సంవత్సరములో ఆ సంఖ్య 75 శాతమునకు పెరిగెను."[4] 1991లో ప్రాథమిక నివేదికనిచ్చిన సంవత్సరం తరువాత 2002 డిసెంబరు 17 తారీఖునాడు వచ్చిన వార్తలో ఆయన అవే సంఖ్యలను తిరిగి తెలియజేసెను. అలా చేయునప్పుడు ఈ క్రింది వాటిని గమనించాడు:

వయసు వచ్చినవారిలో మరియు యౌవనస్థులలో (టీనేజర్లు), క్రైస్తవులు మరియు క్రైస్తవేతరులిద్దరిలో ఎక్కువ సంఖ్య సంపూర్ణమైన నైతిక సత్యము ఏదియు లేదని వాదించిరి. ముగ్గురిలో యిద్దరి కంటె ఎక్కువ వయసు వచ్చినవారు మరియు ఐదుగురు యౌవనులలో (టీనజర్లు) నలగురు కంటె ఎక్కువమంది సత్యము ఎల్లప్పుడు వ్యక్తులకు మరియు పరిస్థితులకు తగినట్లుగా ఉండునని వాదించిరి.

ఫిబ్రవరి 12, 2002న విడుదలైన మరొక సర్వేలో బార్నా 18నుండి 35 సంవత్సర వయస్సు గుంపు యొక్క ఆలోచనలలో సత్యమును గూర్చి యువకుల నమ్మకము (83 శాతము సంపూర్ణమైన సత్యము లేదని చెప్పిరి) మరియు వయసు వచ్చినవారి ఆలోచన (66 శాతము భావమును తిరస్కరించిరి) మధ్యగల తారతమ్యమును గుర్తించెను. వీరిలో 75 శాతము మంది సాపేక్షత్వమును నమ్మిరి. “సాపేక్షత్వము స్థానమును ఎక్కువగా ఏర్పాటు చేసుకొనుచున్నట్లు అనిపించుచున్నది. ఎందుచేతననగా, నేటి కాలపు యువకులకు ముందున్న తరములో దానికి పునాదులు వేసి ఉన్నట్టు కనిపించుచున్నది”[5] అని తీర్మానించెను.

ఈ లోకములో సమస్త అధికారము ప్రశ్నింపబడుచున్నది. మనము ఏమి చేయవలెనో దానిని చెప్పుటకుగల దేవుని అధికారమును ప్రజలు ప్రశ్నించినయెడల అది మనకు ఆశ్చర్యమును కలిగించ అవసరము లేదు. సంఘములో కొందరు సాపేక్షత్వముచే మోసపరచబడిన యెడల మనలో ఎవ్వరము ఆశ్చర్యపడవలసిన అవసరము లేదు. అది మన ప్రపంచమును నింపుచున్నది. మరియు మనము దానికి తగిన రీతిలో ప్రత్యుత్తరమును యివ్వలేదు. బార్నా తన పరిశోధనలో సువార్త ప్రకటనచేయు అనేకులు – బైబిలును విశ్వసించు సంప్రదాయవాదులుగా పరిగణించబడేవారు కూడ సత్యము సంపూర్ణమైనది అను ఆలోచనను తిరస్కరించిరి. ఫలితముగా, వారి విశ్వాసము ఏమైతే వారు ఆలోచిస్తున్నారో దాని పైన కాకుండా ఏమైతే వారు స్పృశించుతున్నారో దాని పైననే ఎక్కువ ఆధారపడి యున్నాది.[6]

ఆచరణలో చూస్తే, ఒకదానికంటె మరొకటి సత్యము అని చెప్పుటకు చేయుప్రయత్నం సాధారణంగా సందేహాస్పదమైన వ్యవహారంగా ఉంటుంది. అందుచేత గాత్ర సంగీత పరంగానైనా మరి యిక ఏ విషయాన్ని గురించియైనా – అందులోని సత్యాన్ని శ్రద్ధగా ఆలోచించిగాని వాదించలేము.

సత్యము యొక్క క్లెయిమ్స్‌ను అనేక మంది విశ్వాసులని చెప్పుకొనువారు సహజముగా అంగీకరించరు. ఈ కారణము చేత, మన ప్రమాణాలను తగ్గించుటవలన మరియు సత్య స్వభావమును గూర్చిన విషయములో రాజీపడిన స్థితిని అంగీకరించుటవలన ప్రమాదములో పడుతున్నాము. ప్రమాదమేమైయున్నదనగా, ఒక కప్ప వేడిచేస్తున్న నీటి పాత్రలో అది సజీవముగా ఉడికి చచ్చిపోయేంతవరకు దానిలోనే ఉండునట్లుగా ఇది ఉన్నది. దేవుని మార్గము యొక్క అధికారమునందు విశ్వాసమును కలిగియున్నామని చెప్పుకొను మనము సత్యమును గూర్చిన మన ఆలోచనలను మరియు సంపూర్ణతను హరించి వేయుటకు అనుమతించ వచ్చును. ఫలితముగా, దేవుడు మనము ఏమి ఎరుగవలెనని కోరుకొనుచున్నాడో వాటిని విశ్వసించుటకు మరియు బోధించుటకు మానివేయు స్థానమునకు మనము చేరుకొందుము. పూర్వకాలపు ఇశ్రాయేలువలెనే, క్రైస్తవులు మన చుట్టు ఉన్న “సకల జనులవలనే” మరింత ఎక్కువగా అగుటకు తెగించుచున్నారు (1 సమూయేలు 8:5, 20 చూడు). మనము మన

ప్రత్యేకతను కోల్పోయినట్లయితే, దేవుడు మనము ఉండవలెనని ఆశించుచున్న ఉప్పు మరియు వెలుగువలె మనము ఉండుట మానివేయుదుము (మత్తయి 5:13–16) మరియు ఫలితముగా దేవునికి విశ్వాసులైన ప్రజలుగా ఉండకుందుము.

## ముగింపు

ఈ నాగరిక వాతావరణములో – మన నమ్మకత్వానికి మరియు దేవుని మార్గమును ప్రజలు ఖచ్చితముగా ఎరుగునట్లు సహాయపడేలా మనము ప్రయాసపడుటకు (చూడు అపొస్తలుల కార్యములు 18:24–26) – మనము దేవుని అధికారమును మరియు అది మనము చేయు ప్రతిదానికి సంబంధమును ఎలా కలిగియుండునని అధ్యయనము చేయుట అవసరము. మనము యేసు మాదిరిని జ్ఞాపకము చేసుకొనవలెను, ఆయన మన నమ్మకాలకు మరియు బోధలకు అధికారమిచ్చుటను కోరుట న్యాయ సమ్మతమైనదని చూపించాడు. ప్రస్తుత పరిస్థితులు అధికృత భావమును వ్యతిరేకిస్తున్నాయి, మనము దేవుని సత్యమును బోధించుటను తప్పక కొనసాగించవలెను. ప్రజలు కొన్ని సత్యములను మాత్రమే అంగీకరిస్తారని మనము ఊహించరాదు. పౌలు మాటల్లో, "ప్రతి మనుష్యుని క్రీస్తునందు సంపూర్ణునిగా చేసి ఆయన యెదుట నిలువబెట్టవలెనని, సమస్తవిధములైన జ్ఞానముతో మేము ప్రతి మనుష్యునికి బుద్ధిచెప్పుచు, ప్రతి మనుష్యునికి బోధించుచు, ఆయనను ప్రకటించుచున్నాము" (కొలొస్సయులకు 1:28) అని చెప్పినట్టు మనము అంకితమవ్వవలెను.

కొన్ని సంవత్సరముల క్రితము, నేను సేవచేయుచున్న స్థానిక సంఘములో ఒక కళాశాల విద్యార్థి సహాయము కొరకు నా దగ్గరకు వచ్చెను. ఆ యువకుడు సంఘములో పెరిగి పెద్దవాడయినవాడు; అతని తండ్రి మరియు అతని మామగారు యిద్దరు సంఘపెద్దలుగా పనిచేసిరి. ఒక సాయంకాలము బైబలు తరగతి తరువాత, ఆరాధన కూడికలలో ఎందుకు సంఘము కేవలము గాత్ర సంగీతమునే ఉపయోగించుచున్నదో అతడు తన స్నేహితునికి వివరించలేకుండ ఉన్నాడని అన్నాడు. అతడు తరువాత చేసిన వ్యాఖ్యానములో అతడెందుకు దీనిని గూర్చి అడిగాడో నాకు తోచింది: "నాకు తెలుసు మనము గాత్ర సంగీతమునే వాడుటకు కారణము కలదని, అయితే ఆ కారణము ఏమైయున్నదో నాకు తెలియదు."

అతని యిన్ని సంవత్సరముల బైబిలు తరగతుల తర్వాత, న్యాయబుద్ధిగల క్రైస్తవుల ఉపదేశకుల పాదముల చెంత కూర్చునియున్నవాడై ఉండి కూడ "హేతువడుగు ప్రతివానికి" "నిరీక్షణను గూర్చి సమాధానము చెప్పుటకు" అతడు సిద్ధపడియుండలేదు (1 పేతురు 3:15). ఈ పతనమును మనము చేయగలమని – మరియు ఖచ్చితముగా చేయవలెనని – దానికంటె ఎక్కువగా చేయునట్లు వ్రాయబడెను. "ఏ అధికారము చేత … ఈ అధికారము ఎవరు మీకు యిచ్చిరి?" అను ప్రశ్నను ఒకడు ఎదుర్కొన వలసినదే గాని, తప్పించుకొనకూడదు.

---

సూచనలు

[1]Peter Kreeft, *How to Win the Culture War: A Christian Battle Plan for a Society in Crisis* (Downers Grove, Ill.: InterVarsity Press, 2002), 71. [2]ఈ విషయముపై బైబిలు ఉదాహరణ కొరకు, చూడు ఎఫెసీయులకు 4:17–24, "మనసుకు కలిగిన వ్యర్థతను అనుసరించి" (17 వచనం), "అంధకారమైన మనస్సు గలవారై" (18 వచనం). అన్యజనులు నడుచుకొనుచున్నారని పౌలు చూపించాడు. క్రైస్తవ నడవడి మరియు మనసత్వము దీనికి భిన్నమైందిగా

ఉండునని చూచించాడు. ఎఫెసులోని పౌలుయొక్క చదువర్లు "విని" మరియు "యేసుక్రీస్తునందున్న సత్యము" "బోధింపబడినవారై" (21 వచనం) మరియు "చిత్తవృత్తియందు నూతన పరచబడినవారై" తద్వారా "నవీన స్వభావమును ధరించుకొన్నవారై" ఒక నూతనమైన జీవన శైలిని స్వీకరించారు (23, 24 వచనాలు). వారి పాత జీవితమునుండి నూతన జీవితమునకు నడిచిన విషయమును వచనం 20లో సూచించబడింది: ఆ మార్గములో వారు "క్రీస్తును నేర్చుకొన్నారు." [3]Jim Leffel, "Our New Challenge: Postmodernism," in Dennis McCallum, ed., *The Death of Truth: What's Wrong with Multiculturalism, the Rejection of Reason and the New Postmodern Diversity* (Minneapolis: Bethany House Publishers, 1996), 31. [4]These statistics are cited in Ravi Zacharias, "Appendix B: The Inextinguishable Light," *Deliver Us From Evil: Restoring the Soul in a Disintegrating Culture* (Dallas: Word Publishing, 1996), 212. [5]The news releases cited here are found on Barna's website, www.barna.org, under the headings "Absolute Truth" and "Relativism." [6]ఫిబ్రవరి 2002న విడుదల చేసిన సర్వే ఫలితాలలో 32 శాతం మాత్రమే "క్రొత్తగా జన్మించిన క్రైస్తవుల" కోవకు సరిపోతారని బార్నా సూచించాడు. మరియు వారు నైతిక సంపూర్ణతను విశ్వసించినవారని చెప్పాడు. "క్రొత్తగా జన్మించిన వారిలో 9 శాతం యౌవనస్థులు మాత్రమే సాపేక్ష సిద్ధాంతాన్ని తిరస్కరిస్తారు. (జెకర్యా, 212.)

---

## ప్రభువు యొక్క రక్షణ సంకల్పము

యేసు తాను ఉద్దేశించుచున్న శిష్యుని గూర్చి, "కేవలము మీ హృదయములోనికి ఆహ్వానించుము" లేదా "పాపి యొక్క ప్రార్థన చేయుము" అని యెన్నడు చెప్పలేదు. దీనికి బదులుగా, "యేసు పిలుపు ఎల్లప్పుడు క్రియ కొరకై శీఘ్రమైన విధేయత చూపుట మరియు కొనసాగించుట కొరకై యున్నది. …"[1] ప్రభువుగా మరియు క్రీస్తుగా (అపొస్తలుల కార్యములు 2:36) రక్షింపబడుటకు యేమిచేయవలెనో చెప్పు అధికారమును యేసు కలిగియుండెను. ఆయన యేమి చేయుమని చెప్పెను?

మొదటిగా, *మనము ఆయనను విశ్వసించవలెను.* మార్కు 16:16 నందు యేసు ఈలాగు చెప్పెను, "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మని వానికి శిక్ష విధింపబడును." (యోహాను 3:16; 8:24 కూడ చూడు.) రెండవదిగా *మారుమనస్సునొందవలెను,* లేదా మార్పు చెందవలెను. మారుమనస్సు మన పాపముల విషయమై బాధ పడుటతో ప్రారంభమగును, కాని అది మన పాపపు తిరుగుబాటులను శాశ్వతముగా విడిచిపెట్టుటలో ఫలితము చూపును. మరియు మరింతగా యేసులాగున జీవించుటకు ప్రయత్నము చేయును. "పరలోక రాజ్యము సమీపించియున్నది గనుక మారుమనస్సు పొందుడి" అనునది యేసు యొక్క మొట్ట మొదటి బోధ మరియు కేంద్రంగానున్న బోధయైయున్నది (మత్తయి 4:17). పెంతెకొస్తు పండుగ దినమునాడు శ్రోతలు క్రీస్తును చంపుటలోని తమ యొక్క తప్పును ఒప్పుకొనినప్పుడు మరియు వారు యేమి చేయవలెనని అడిగినప్పుడు, పేతురు వారికి ఈలాగు చెప్పెను, "మీరు మారుమనస్సు పొంది, పాప క్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి …" (అపొస్తలుల కార్యములు 2:38). మూడవదిగా, *యేసు కొరకై మనము బహిరంగముగా నిలబడుటకు మనము సిద్ధముగా నుండవలెను.* ఆయన ఈలాగు చెప్పెను, "మనుష్యుల యెదుట నన్ను ఒప్పుకొనువాడెవడో పరలోకమందున్న నా తండ్రియెదుట నేనును వానిని ఒప్పుకొందును. మనుష్యుల యెదుట ఎవడు నన్ను ఎరుగననునో వానిని పరలోకమందున్న నా తండ్రి యెదుట నేనును ఎరుగనందును" (మత్తయి 10:32, 33; అదేవిధముగా రోమీయులకు 10:9, 10 కూడ చూడు). చివరగా రక్షించబడినవారి మధ్య మనము కొనసాగబడుటకు *మనము నీటిలో బాప్తిస్మమునుకు, లేదా ముంచబడుటకు*

*లోబడవలెను* (మార్కు 16:16). మత్తయి 28:19 ఈలాగు తెలియజేయుచున్నది, "తండ్రియొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు," ఇది "శిష్యులనుగా చేయుటకు" జరుగవలసినదైయున్నది.

యేసునందు విశ్వాసముంచుచున్నామని చెప్పుకొనుచున్న వారిలో ప్రతి ఒక్కరు ఈ సంగతులను బోధించుటలేదు; కాని యేసు చెప్పెను, "మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొందురు" (యోహాను 14:15). ఇది రక్షింపబడిన వారియొక్క శరీరమైయున్న దానిలో భాగమగుట కొరకు ఆయన అనుగ్రహించిన ఆజ్ఞలు కూడా కలిగియున్నవి. మీరు ఆయనకు విధేయత చూపితిరా?

---

సూచన

[1]Cecil May, Jr., "Casual Seekers at the Narrow Gate," *Preacher Talk* 20 (July 2004): 3.